జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

సోమవారం 23,ఫిబ్రవరి, 2025 www.prajajyothinews.com పేజీలు : 4

# భయం వీడితే ఏదైనా సాధించగలరు

- ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలి..
- నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకొని దానికనుగుణంగా క్రమశిక్షణతో ఇష్టపడి చదవాలి..
- పదవ తరగతిలో పదికి పది జీపీఏ సాధించాలి
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద



**పర్వతగిరి, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కేంద్రంలో నితెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో నిర్వహిస్తున్నఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో ఐదవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని ఆదివారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్ష నిర్వహణ తీరు, విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రశ్న పత్రాల 2లో..




# రాష్ట్రంలో కాషాయ జెండా ఎగురడం ఖాయం..

## వరి వేయొద్దంటే.. కాంగ్రెస్ కూడా వద్దు..



- పుష్కలంగా వర్షాలు పడ్డా పంటలు ఎండబెడుతూ రైతుల పొట్ట కొడతారా?
- పక్కరాష్ట్రాలకు నీళ్లు కట్టబెడుతూ దక్షిణ తెలంగాణను ఎడారి చేస్తున్నారు
- కాళేశ్వరం ను 50 శాతం కేసీఆర్ నాశనం చేస్తే... మిగిలిన 50 శాతం కాంగ్రెస్ భ్రష్టు పట్టిస్తోంది
- కాంగ్రెస్ చేతకానితనంవల్లే పంటలకు నీళ్లు, కరెంట్ ఇవ్వలేని దుస్థితి
- పుష్కలంగా యూరియా ఉన్నా...రైతులకు పంపిణీ చేయడం కాంగ్రెస్ కు చేతకావడం లేదు
- ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల రైతులు అల్లాడుతున్నారు...
- నమ్మి ఓటేస్తే 14 నెలల కాంగ్రెస్ పాలనలో ఏం ఒరిగింది?
- కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చింది
- మేధావులారా.... బీజీపీని గెలిపించి పోరాటాలకు బలం చేకూర్చండి
- వరంగల్ ఉపాధ్యాయ ఓటర్ల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్

**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో వరి పంట వేయొద్దని కాంగ్రెస్ చెప్పడం విడ్డూరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. వర్షాలు పుష్కలంగా పడి నదుల్లో నీళ్లున్నా... కాంగ్రెస్ చేతగానితనంవల్ల ఆ నీళ్లు వాడుకోలేకపోయారని మండిపడ్డారు. క్రిష్ణా నీటిని ఏపీకి కట్టబెట్టడంవల్ల దక్షిణ తెలంగాణ, కాళేశ్వరం ప్రాజెక్టును నాశనం చేయడంవల్ల నీళ్లు లేక ఉత్తర తెలంగాణ ఎడారిగా మారుతోందన్నారు. కాంగ్రెస్ వల్ల నష్టపోతున్న రాష్ట్ర రైతులంతా ... వరి పంట వేయొద్దని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ తమకొద్దు అని నినదిస్తున్నారని చెప్పారు. మేధావులైన గ్రాడ్యుయేట్, టీచర్ ఓటర్లంతా ప్రజలు పడుతున్న బాధలను అర్థం చేసుకుని కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలని కోరారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ వచ్చిన బండి సంజయ్ బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీలో ఉపాధ్యాయ ఓటర్లతో సమావేశమయ్యారు. బీజేపీ బలపర్చిన టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తమ్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గంటా రవి, మాజీ అధ్యక్షురాలు రావు పద్మ, మాజీ ఎమ్మెల్యేలు ధర్మారావు, కొండేటి శ్రీధర్ తదితరులు హాజరైనారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు అభ్యర్థులు దొరకక పోటీ నుండి తప్పుకుంది. కాంగ్రెస్ కు దొరకక బయటి నుండి అరువు తెచ్చుకున్న వ్యక్తిని పోటీలో నిలిపింది. మరో ఇండిపెండెంట్ అభ్యర్థిని కూడా బరిలో దించింది. ఎవరు గెలిచినా కాంగ్రెస్ లోకి తీసుకుంటారు. కాబట్టి ఓటేసే ముందు టీచర్లు, ఉద్యోగ, పట్టభద్ర ఓటర్లను కోరేదొక్కటే. గ్రాడ్యుయేట్, టీచర్స్, ఎంప్లాయీస్ పక్షాన శాసనమండలిలో గళం విన్పించడంతోపాటు ఆయా సమస్యలపై పోరాడే పార్టీలను మాత్రమే గెలిపించాలని కోరుతున్నా. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ టీచర్ అభ్యర్థిగా పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలి. ఎండాకాలం ఇంకా స్టార్ట్ కాలేదు.

2లో..

## భయం వీడితే ఏదైనా సాధించగలరు




రికార్డులను పరిశీలించారు. కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్షలు పక్కద్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణ తీరుపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. గురుకులాల్లో ఐదో తరగతి రెగ్యులర్ ప్రవేశాలతో పాటు 6, 7, 8, 9 తరగతుల్లో బ్యాక్లాగ్ సీట్ల భర్తీ కోసం జిల్లాలోని 10 పరీక్ష కేంద్రాల్లో 4200 మంది విద్యార్థులకు గాను 89.97 % మంది విద్యార్థులు హాజరయ్యారని పరీక్షల జిల్లా సమన్వయకర్త అపర్ణ తెలిపారు. అనంతరం పరీక్ష కేంద్రం ప్రాంగణంలో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులకు వసతి గృహంలో అందుతున్న సౌకర్యాలు, మెనూ ప్రకారం అందుతున్న ఆహారం తదితర వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహిస్తూ భయం వీడితే ఏదైనా సాధించగ లరని, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొని, నిర్దిష్టలక్ష్యాన్ని ఎంచుకొని దానికనుగుణంగా క్రమశిక్షణతో ఇష్టపడి చదివి పదవ తరగతిలో పదికి పది జీపీఏ సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకట స్వామి, వైస్ ప్రిన్సిపల్ జోష్న పాల్గొన్నారు.

## ఆదివాసిపై అటవీశాఖ అధికారుల దాడి



**వెంకటాపురం,ఫిబ్రవరి 23 ప్రజాజ్యోతి :** మూలకు జిల్లా వెంకటాపురం మండలం ఏజెన్సీలో ఆదివాసులపై అటవీ శాఖా అధికారులు వరస దాడులకు పాల్పడుతు న్నారని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు కొర్స నర్సింహా మూర్తి,ఉయిక శంకర్,పూనెం సాయి ఆరోపించారు.ఆదివారం వెంకటాపురం,చర్ల సరిహద్దు ప్రాంతం చర్ల రేంజ్ పరిధిలో అటవీ శాఖా అధికారుల చేత దాడికి గురై గాయాల పాలైన ఏకన్నగూడెం గ్రామానికి చెందిన కోరం సమ్మయ్యను పరామర్శించారు.దాడికి సంబంధించిన పూర్తి వివరాలు అడికి తెలుసుకున్నామని అన్నారు.అడవికి వెళ్లిన ఆదివాసీ పైన అటవీ శాఖా అధికారులు మూడు ప్రక్కఎముకలు విరిగేలా అత్యంత పాశవికంగా దాడి చేయడం హేయమైన దుశ్చర్య అని మండిపడ్డారు.సమ్మయ్య తప్పుచేస్తే శిక్షించడానికి న్యాయ వ్యవస్థలు ఉన్నాయని,చట్టాన్ని చేతిలోకి తీసుకునే అధికారం ఎవరిచ్చారని నిలదీశారు.తనని వదిలేయమని ఎంత ప్రాదేయ పడిన కనికరం చూపకుండా లుంగీ విప్పి తన మెడకు,మొఖానికి ముసుకు వేసి చేతులు వెనక్కి కట్టేసి విచక్షణ రహితంగా దాడి చేసినట్టు బాధితుడు చెప్పినట్టు తెలియజేసారు.ఆదివాసీలు అడవిని కాపాడితే అటవీ శాఖా ఉద్యోగులు కంచే చేను మేసినట్టు అడవిని అమ్ముకుంటున్నారని విమర్శించారు.ఈ ఘటన పైన జాతీయ మానవ హక్కుల కమిషన్,ఎస్సి,ఎస్టీ కమిష్ ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.సమ్మయ్య కుటుంబం రోడ్డున పడిందని, నష్టపరిహారంగా రూ.10 లక్షలు ఇవ్వాలని ప్రభత్వాన్ని డిమాండ్ చేశారు .బాధితుడు కోరం సమ్మయ్యకు న్యాయం జరగక పోతే చర్లరేంజ్ ఆఫీస్ ను ముట్టడి చేస్తామని హెచ్చరించారు.జీఎస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్,ఏఎన్ఎస్ మండల అధ్యక్షులు కుంజ మహేష్,వాసం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన కోటగుళ్లు



**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి 23 :** గణపురం కోటగుళ్ళలో 26 నుండి 28 వరకు కార్యక్రమాలు 26న శివ కళ్యాణ మహోత్సవం, 27న అన్నపూజ 28 స్వామి వారి ఊరేగింపు భారీ ఏర్పాట్లు చేస్తున్న కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ముఖ్యఅతిథిగా హాజరుకానున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు శివరాత్రి మహోత్సవాలకు ముస్తాబైంది. ఈనెల 26 బుధవారం నుండి 28 శుక్రవారం వరకు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 26న ఉదయం గణపతి పూజతో అర్చకులు గంగాధర్, నాగరాజులు కార్యక్రమాలకు అంకురార్పణ చేయనున్నారు మొదట గణపతి పూజతో పూజలు ప్రారంభం కానున్నాయి. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం మధ్యాహ్నం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ, రాత్రి 8 గంటలకు శివ కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు 27 గురువారం ఉదయం స్వామివారికి మహా అన్నపూజ, 28 శుక్రవారం సాయంత్రం స్వామివారి ఊరేగింపు జరగనుంది. శివరాత్రి జాగరణ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు పట్టాభి సీతా రామచంద్రస్వామి ఆలయ శ్రీరామ భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించనున్నారు. శివరాత్రి మహోత్సవాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, పద్మ దంపతులు హాజరుకానుండగా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

# రాష్ట్రంలో కాషాయం జెండా ఎగురడం ఖాయం..

అప్పుడే రెండో పంటకు వరి వేయొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చెబుతోంది. వరి పంట వేయొద్దంటే మరి ఏ పంట వేయాలి? గంజాయి ఏమైనా పండించాలా?... ఏ పంట వేయాలనే దానిపై ప్రణాళిక ఉందా? అదేమీ లేకుండా వరి వేయొద్దంటే ఎట్లా? అట్లయితే కాంగ్రెస్ పార్టీ కూడా రైతులకొద్దు. ఇప్పటికే రైతులు అల్లాడుతున్నరు. పంట వేస్తే చేతికొచ్చేదాకా తిప్పలు పడుతున్నరు. ఇంత టెన్షన్ లో ఉన్న రైతులను వరి పంట వేయొద్దంటే ఎట్లా? నీళ్లు లేవని చెప్పడం బాధేస్తోంది. రాష్ట్రంలో ఈసారి పుష్కలంగా వర్షాలు కురిసినయ్. నదులన్నీ నిండా కళకళలాడినయ్. అట్లాంటప్పుడు సరైన ప్లాన్ తో రెండు పంటలకు నీరివ్వాల్సింది పోయి... నీళ్లు లేవని చెప్పడమేంది? నీళ్లు లేవని చెప్పడం కాంగ్రెస్ చేతగానితనమే. క్రిష్ణా నదిలో పుష్కలంగా నీళ్లుంటే.. అప్పనంగా ఏపీకి కట్టబెట్టిర్రు. ఆనాడు కేసీఆర్, ఇప్పుడు రేవంత్ రెడ్డి అదే పనిచేస్తున్నరు. ఇంకా నీళ్లు దోచి పెడుతూనే ఉన్నరు. ఇగ గోదావరి విషయానికొస్తే... కాళేశ్వరం ప్రాజెక్టును 50 శాతం కేసీఆర్ నాశనం చేస్తే... మిగిలిన 50 శాతం కాంగ్రెసోళ్లు చేస్తున్నరు. పంపులతో నీళ్లు తోడే అవకాశం లేకుండా చేశారు. వీళ్లవల్ల అటు దక్షిణ తెలంగాణ, ఇటు ఉత్తర తెలంగాణ నీళ్ళు లేక ఎడారిగా మారుతోంది. ఎండా కాలం రానేలేదు. ఇప్పటికే వేసిన వరి పైరు ఎండిపోయింది. దాదాపు 7 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయింది. ఇగ ఎండాకాలమొస్తే... పరిస్థితి ఎట్లుంటుదో అర్థం కాలేదు... అటు నీళ్లు ఇవ్వకుండా పంటలు ఎండబెడుతూ, ఇటు వరి వేయొద్దని చెబుతున్న కాంగ్రెస్ సర్కార్ కు బుద్ది చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. రాష్ట్రంలో యూరియా కోసం రైతులు బారులు తీరుతున్నారు. యూరియా అందక ఇబ్బంది పడుతున్నారు. ఇదేందని అడిగితే యూరియా పుష్కలంగా ఉంది సార్ అని అధికారులు చెబుతున్నారు. పుష్కలంగా యూరియా ఉంటే రైతులు క్యూలో నిలబడి, ఆధార్ కార్డులు, చెప్పులు లైన్లో ఉంచుతూ, గంటల తరబడి వేచి చూస్తూ యూరియా స్టాక్ లేదని షాపుల యజమానులు చెబితే వెనుదిరిగి ఎందుకు పోతారు? ఫీజు రీయంబర్స్ మెంట్ అందక కాలేజీ యాజమాన్యాలు, విద్యార్థులు గోస పడుతున్నరు. చిన్న చిన్న కాలేజీలు అడుక్కునే పరిస్థితి ఉంది. అప్పులు చేసి విద్యా సంస్థలు నడిపే దుస్తితి వచ్చింది. s రైతు భరోసా లేదు. రుణమాఫీ అరకొరే చేశారు. 2 లక్షల ఉద్యోగాల భర్తీ లేదు. టీచర్ల సమస్యలు ఎక్కడికక్కడే ఉన్నయ్. విద్యా వ్యవస్థ అస్తవ్యస్తమైంది. చాక్ పీసులు కొనడానికి కూడా డబ్బుల్లేవ్. ఆఖరిరి ఉద్యోగులు రిటైర్డ్ అయితే బెన్ ఫిట్స్ ఇవ్వకుండా వేధిస్తోంది. గతేడాది 8 వేల మంది రిటైర్డ్ అయ్యారు. ఈ ఏడాది మరో 10 వేల మంది రిటైర్డ్ కాబోతున్నరు. బెన్ ఫిట్స్ చెల్లించాలంటే 11 వేల కోట్ల రూపాయలు కావాలి. పైసల్లేవంటున్నరు. డబ్బులిచ్చే పరిస్థితి లేక ఉద్యోగుల వయోపరిమితిని 65 ఏళ్లు చేయబోతున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే... ఆయా సమస్యలపై ముందుండి పోరాడే బాధ్యత మేం తీసుకుంటాం... నేను సూటిగా అడుగుతున్నా. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటేస్తే 14 నెలల పాలనలో మీకు ఏమిచ్చింది? 6 గ్యారంటీలను అమలు చేయలేదు. కొత్త రేషన్ కార్డు లేదు. ఒక్క ఇల్లు ఇయ్యలే. ఒక్క కొత్త పెన్షన్ ఇయ్యలే. ఒక్క సమస్యను పరిష్కరించలేదు. నరేంద్రమోదీ పాలనలో ఏం లాభం జరిగిందో రోజంతా చెప్పగలం. ఉద్యోగులకు 12 లక్షల 75 వేల రూపాయల వరకు ట్యాక్స్ మినహాయింపు ఇచ్చింది. తెలంగాణలోని లక్షలాది మంది ఉద్యోగులు కేంద్ర నిర్ణయంవల్ల లాభపడుతున్నరు. యూపీఏ పాలనలో ఆర్థిక ప్రగతిలో 11వ స్థానంలో ఉన్న భారత్ ను 5వ స్థానానికి తీసుకొచ్చినం. మరో రెండేళ్లలో 3వ స్థానంలోకి రాబోతోంది. ఇగ రాష్ట్రం విషయానికొస్తే.... ప్రధాన ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషిస్తుంది బీజేపీ మాత్రమే. టీచర్ల పక్షాన, ఉద్యోగులు, నిరుద్యోగుల పక్షాన పోరాటాలు చేసింది బీజేపీ మాత్రమే. 317 జీవోపై పోరాడితే జైలుకు పంపారు. గ్రూప్ 1 పేపర్ లీకేజీపై పోరాడుతుంటే... హిందీ పేపర్ ను లీక్ చేశానంటూ దొంగ కేసు బనాయించి అర్ధరాత్రి అరెస్ట్ చేసి హన్మకొండ తీసుకొచ్చారు. జైలుకు పంపారు. ఉపాధ్యాయుల పక్షాన మేం పోరాడుతుంటే... ఏ ఉపాధ్యాయ సంఘం కనీసం స్పందించలేదు. ఉపాధ్యాయులు కష్టాల్లో ఉంటే స్పందించకపోగా, కనీసం సంఘీభావం తెలపని సంఘాలను ఎందుకు నమ్మి ఓటేయాలి? పైరవీలకే పరిమితమయ్యే నాయకులను నమ్మి ఇంకా మోసపోతారా? ఆలోచించండి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోతున్నామని కాంగ్రెస్ కు తెలిసిపోయింది. ఏ సర్వే చూసినా విజయం బీజేపీదేనని తేల్చడంతో ఖంగుతిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తానే స్వయంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో దిగి పైసలు పంచేందుకు సిద్ధమైండు. రేవంత్ కాదు కదా... రాహుల్ గాంధీ వచ్చి ప్రచారం చేసినా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచే పరిస్థితి లేదు. బీజేపీ విజయం ఖాయమైందన్నారు.

## ఘనంగా కుమ్మరి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ ఆత్మీయ సమ్మేళనం

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):**

నగరంలోని శంభునిపేట పరిధి మాధవ హాస్పటల్ లో ఆదివారం కుమ్మరి(శాలివాహన) అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం డాక్టర్ రాజగోపాల్ ఆకారపు అధ్యక్షతన జరుగగా వారు ప్రారంభ ఉపన్యాసం ఇస్తూ కుమ్మరి కులాన్ని సంఘటితం చేయడానికి ప్రతి ఒక్క కుమ్మరి కలిసికట్టుగా ఉండాలన్నారు. కుల వృత్తిని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నుండి ఆధునిక యంత్రాలు అందేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో చలామణి అవుతున్న వివిధ కుమ్మర సంఘాలన్నీ ఏకతాటిపైకి రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కుల అభివృద్ధిలో మేధావుల పాత్ర ఎంతో అవసరమని అందుకు పలు రంగాల మేధావులు ముందుకు రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. వివిధ రంగాలలోనూ కుమ్మరులంతా ఏకతాటిపైకి వచ్చి కుమారుల అభివృద్ధి కోసం సలహాలు సూచనలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ రీజినల్ చీఫ్ నాంపల్లి శ్రీనివాస్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రమేష్, ప్రముఖ వ్యాపారి విజ్జిగిరి రమేష్ మూర్తి, న్యాయవాది మాధవ శంకర్, కుల సంఘాల



ప్రతినిధులు రుద్రారపు కుమారస్వామి ప్రజాపతి, కందికొండ వేణుగోపాల్ ప్రజాపతి, ఆకారపు మోహన్, సారంగపాణి, ఇతర ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, అధికారులు, వ్యాపారులు పాల్గొన్నారు.

## బహుజనులు రాజ్యాధికారం సాధించాలి...

### - ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్ ను గెలిపించాలి...



**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి 23 :** మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుట్ట%శీ% పురుషోత్తం పటేల్ రాష్ట్రంలో బహుజనులు రాజ్యాధికారం సాధించేందుకు కృషి చేయాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అపెక్స్ కన్వీనర్ సర్దార్ పురుషోత్తం పటేల్ అన్నారు. బుధవారం రెగొండ మండలం భగీర్తి పేట గ్రామములో మున్నూరు కాపు సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పెండేల సంపత్ అధ్యక్షతన మున్నూరు కాపు సంఘ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మున్నూరు కాపుల ప్రాధాన్యతను తగ్గించేందుకు కుట్ర జరుగుతుందని అన్నారు. 2014 ఎన్నికల కన్నా ముందు తెలంగాణలో మున్నూరు కాపులు 28 లక్షల మంది ఉండగా నేడు చేపట్టిన కులగనలలో కేవలం 13 లక్షల మందిని మాత్రమే చూపెట్టి కాపులను అణిచివేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బహుజనుల రాజ్యాధికారమే మున్నూరు కాపుల లక్ష్యమని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. త్వరలో జరగనున్న టీచర్స్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బహుజనులందరూ పూల రవీందర్ కు మద్దతు ఇవ్వాలని కోరారు. తెలంగాణలో రాజ్యాధికారమే లక్ష్యంగా బడుగు బలహీనవర్గాల ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బహుజనులందరూ నిరంతరం పోరాటం చేశారని అన్నారు. రాజ్యాధికార ప్రయత్నంలో రెండో వర్గంగా ఉన్న మున్నూరు కాపులను బలహీనపరిచేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో రేగొండ మండలం అధ్యక్షులు పసునూటి ఓదెల మల్లు, భూపల పల్లి మండల అధ్యక్షులు పింగిడి శంకర్, పింగిడి రవీందర్, పైళ్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న ఆదేశాలతో భూపాలపల్లి తీన్మార్ మల్లన్న టీం పరామర్శ



**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి 23 :** భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండలం గొల్లపల్లి గ్రామంలో నిన్న జరిగినటువంటి సంఘటన ఇద్దరు పిల్లలు మృతి చెందారు పాలు తాగి పడుకున్న పసిపిల్లలు అలాగే చనిపోయారు వారి కుటుంబానికి సంబంధించి తీన్మార్ మల్లన్న గారు మార్నింగ్ న్యూస్ వేదికగా భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ని వారింటికి వెళ్లి ఏం జరిగిందో కనుక్కోవాలని చెప్పడం జరిగింది రవి పటేల్ ఘనపురం మండల అధ్యక్షుడు గండు కరుణాకర్ సమ్మయ్య సంతోష్ రంజిత్ అక్కడికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి మల్లన్న గారితో మాట్లాడించడం జరిగింది. ఆ పాల డబ్బా వివరాలు మల్లన్న గారికి చెప్పడం జరిగింది .గణపురం పోలీసు వారు ఇన్విటేషన్ చేస్తున్నారు పోస్ట్మార్టం రిపోర్టు వచ్చిన తర్వాత ఏం జరిగిందో తెలుసుకుని వారికి న్యాయం జరిగే విధంగా చూస్తానని తీన్మార్ మల్లన్న గారు వారితో ఫోన్లో మాట్లాడి చెప్పడం జరిగింది.

## గుండెపోటుతో యువరైతు మృతి

**ఆత్మకూరు, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):**




హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామానికి చెందిన యువరైతు కడుదుల విజేందర్ (33) గుండెపోటుతో మృతి చెందాడు. ఆదివారం ఛాతిలో నొప్పి వస్తుందని కుటుంబ సభ్యులకు తెలిపాడు. వెంటనే ఎంజీయం హాస్పిటల్ తరలించగా అప్పటికే మరణించాడు. మృతునికి భార్య ఇద్దరు కూతు రులు ఉన్నారు. పెద్ద కూతురు నాలుగు సంవత్సరాలు రెండవ కూతురు మూడు సంవత్సరాల వయసు కలిగి ఉన్నారు. విజేందర్ మృతితో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. చిన్న వయసులో గుండెపోటుతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోభ సంద్రంలో మునిగిపోయారు. విజేందర్ మృతితో లక్క మారు కాపు కులానికి చెందిన స్నేహితులు తీవ్ర సంతాపం తెలియజేశారు.

## నేటి ఎమ్మార్పీఎస్ సభను దిగ్విజయం చేయండి



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** నేడు హైదరాబాదులో నిర్వహించ నున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని దిగ్విజయం చేయాలని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి మాదిగ కోరారు. నేడు హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం జరగనుంది. ఈ సమావేశా డ్రీమ్ ల్యాండ్ గార్డెన్ లో జేబీఎస్ బస్టాండ్ దగ్గర సికింద్రాబాద్లో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు వెంకటస్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరుకానున్నారు. కావున హుస్నాబాద్ నియోజక వర్గంలోని అన్ని మండలాల గ్రామాల ఎమ్మార్పీఎస్ , అనుబంధ సంఘాల నాయకులు హాజరుకావాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**టేకుమట్ల ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):**
టేకుమట్లమండలంలోని సుబ్బక్కపల్లి గ్రామ వాస్తవ్యులు సముద్రాల కోమల తిరుపతి కుమార్తె వివాహ వేడుకకు ఆశిరెడ్డిపల్లి అమ్మ గార్డెన్స్ లో కొయ్యల చిరంజీవి కూతురు ఎంగేజ్ మెంట్,మండల కేంద్రంలోని పిఆర్ఎంఆర్ గార్డెన్స్ లో మండల యూత్ కాంగ్రెస్ నేత మచ్చ ప్రభాకర్ సోదరి వివాహ వేడుకకు వెల్లంపల్లి లో జరిగిన బీస మల్లయ్య ముదిరాజ్ కుమార్తె,పంజాల తిరుపతిగౌడ్ కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి చిరు కానుక అందించినారు. వారి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్, కత్తి సంపత్ గౌడ్,తోట గట్టయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి కిరణ్ రావు, రాచమల్ల సంపత్,తోట మొండయ్య,వంగ నరేష్,తిరుపతి పాలుగోన్నారు. 13

## వినూత్న ఆసుపత్రిలో అన్నిరకాల వైద్యసేవలు




**రఘునాథపల్లి,ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):**
జనగామ జిల్లా కేంద్రంలోని వినూత్న ఆర్థోపెడిక్ అండ్ జనరల్ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్యసేవలు అందించడం జరుగుతుందని ఆసుపత్రి డైరెక్టర్లు మల్లారెడ్డి, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ గోపిచంద్ లు తెలిపారు. ఆదివారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంను జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు ప్రారంభించారు. ఈసందర్భంగా మారుజోడు రాంబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల కోసం నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసిన వినూత్న ఆర్థోపెడిక్ అండ్ జనరల్ హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు. శిబిరంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 200 మందికిపైగా బీపీ, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ల్యాబ్ టెక్నిషియన్లు వేణుగోపాల్, కడారి శ్రీను. శేఖర్, అరవింద్ పాల్గొన్నారు. 6

## నిరుపేద వివాహానికి అండగా నిలిచిన 'కుడా చైర్మన్'

**- వివాహానికి పుస్తెలు అందించిన 'ఇనగాల ట్రస్ట్'**

**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):**
నిరుపేద వివాహానికి 'కుడా చైర్మన్' ఇనగాలవెంకట్రాంరెడ్డి అండగా నిలిచారు. నిరుపేద కోసం పేదింటి ఆడబిడ్డ పెళ్లికి అండగా.. పెద్ద కొడుకుగా.. ఇనగాల వెంకట్రాంరెడ్డి నిలిచారు. ల్యాదల్ల సంయుక్త జిహెచ్ఎంసి 15వ డివిజన్ గొర్రెకుంట గ్రామంలో నిరుపేద కుటుంబం.. చిన్నతనంలోనే తల్లిని కోల్పోయింది. ఆదివారం ల్యాదల్ల సంయుక్త వివాహానికి ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంగళసూత్రం మట్టలు, ఖరీదైన పట్టు వస్త్రాలు మరియు పెళ్లి ఖర్చులు ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ తరఫున అందించారు. సంయుక్త వివాహానికి గొర్రెకుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందజేసి అండగా నిలిచారు. ల్యాదల్ల సంయుక్త వివాహానికి మంగళసూత్రం, మట్టలు, పట్టు వస్త్రాలు ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందించి తమ ఉదార హృదయాన్ని చాటుకున్నారు. ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ సామాజిక సేవలో 11 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా సంయుక్త కుటుంబ సభ్యులు ఇనగాల వెంకట్రాంరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.




## 27 కిలోల ఎండు గంజాయి పట్టుకున్న పర్వతగిరి పోలీసులు


**- అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేయగా 27 కిలోల ఎండు గంజాయి లభ్యం..**
**- ఢిల్లీకి చెందిన అన్నా, చెల్లెలు సంజీల షేక్ ,రోహిత్ షేక్..**
**- ఆంధ్ర, ఒరిస్సా బోర్డర్ కి వెళ్లి అక్కడ గంజాయి కొనుక్కొని ఇతర రాష్ట్రాల సప్లై....**
**- గత ఆరు నెలల నుండి మీరు ఈ పని చేస్తున్నట్టుగా విచారణలో....**
**- గంజాయి సీజ్ ఇద్దరు వ్యక్తులను అదుపులోకి**
**- సీఐ రాజగోపాల్, ఎస్ఐ ప్రవీణ్**




**పర్వతగిరి, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**
శనివారం రోజున సాయంత్రం మూడు గంటల సమయంలో వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్ ,ఈస్ట్ జోన్ డిసిపి పి. రవీందర్, మామునూర్ ఏసిపి బి. తిరుపతి సూచనల మేరకు చింత నెక్కొండ సమీపంలో గల వైన్ షాప్ వద్ద పర్వతగిరి ఎస్ ఐ బి ప్రవీణ్ పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ చేయుచుండగా ఒక ఆడ మనిషి పేరు సంజీల షేక్, 22 సంవత్సరాలు ఒక మగ వ్యక్తి రోహిత్ షేక్ వయసు 27 సంవత్సరాలు, మూడు లగేజ్ బ్యాగులతో ఢిల్లీకి చెందిన వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించగా వారిని తనిఖీ చేయగా వారి వద్ద ఉన్న బ్యాగులలో 27 కిలోల ఎండు గంజాయి లభ్యమైంది. వెంటనే దానిని సీజ్ చేసి అట్టి వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారిద్దరు సొంత అన్నా చెల్లెలు ఢిల్లీకి చెందిన వీరు ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ కి వెళ్లి అక్కడ గంజాయి కొనుక్కొని ఇతర రాష్ట్రాల వారికి విక్రయించడానికి వెళుతుండగా మార్గమధ్యంలో పట్టుకోవడం జరిగింది. ఆదివారం రోజు పర్వతగిరి సీఐ బి రాజగోపాల్ వీరిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ చేయడం జరిగింది. గత ఆరు నెలల నుండి మీరు ఈ పని చేస్తున్నట్టుగా విచారణలో చెప్పినారు. సిఐ రాజగోపాల్ వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎస్సై ప్రవీణ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పత్తిని సిసిఐ ద్వారా మిర్చిని మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి

**- మిర్చి క్వింటాకు 25 వేలుకు ధర చెల్లించి కొనుగోలు చేయాలి**
**- మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం అందించిన రైతుసంఘం నేతలు**
**- రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజద్ పాషా**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**
పత్తి పంటను సిసిఐ ద్వారా మిర్చి పంటను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని మిర్చి క్వింటాకు 25 వేలు ధర చెల్లించి కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్య దర్శి ఎండి అంజద్ పాషా డిమా ండ్ చేశారు. ఈమేరకు రైతు సంఘం ఆధ్వర్యంలో ఆది వారం పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్కకు వినతి పత్రం అందించారు. ములుగు జిల్లాలో సుమారు 20 వేల ఎకరాల్లో పత్తిపంట సాగు అవుతుందని ,సిసిఐ గత రెండు నెలలుగా కొనుగోలు చేసి గత వారం నుండి బంద్ చేయడంతో రైతు లు ఇబ్బం దులు పడుతున్నారు. మద్దతు ధర రాక పండించిన పంటను వ్యాపారస్తులకు అ మ్ముకొని నష్టపోతున్నారని అన్నారు. సిసిఐని పునరుద్ధ రిం చి రైతుల వద్ద ఉన్న పత్తిని కొను గోలు చేయాలని డిమాండ్ చేశారు. ములుగు జిల్లాలో సుమారు 25 వేల ఎకరాల్లో మిర్చి పంట సాగుతు ందన్నా రు. మిర్చికి ఎకరానికి సుమారు రెండు లక్షల పెట్టు బడి ఖర్చు అవుతుంద న్నారు. మార్కెట్ లో గిట్టుబాటు ధర రాక రైతులు అప్పుల పాలై ఆత్మ హత్యలు చేసుకు ంటున్నా రని అన్నారు .మిర్చి పంటను మార్క్ ఫెడ్ ద్వా రా కొనుగోలు చేసి కింటాకు రూ. 25వేల ధర చెల్లిం చాలని, ములుగు ప్రాంతం లో శీతల గిడ్డంగులను ఏర్పా టు చేయా లని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు బోడ రమేష్, గొంది సాంబయ్య, తిరుపతి ,రామయ్య పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీగా యాదగిరి శేఖర్ రావు ను భారీ మెజారిటీతో గెలిపించాలి



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):**
..పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ట్రస్మా ప్రయివేట్, పాఠశాలల సంఘం రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని భీమదేవరపల్లి మండల ట్రస్మా నాయకులు కొత్తకొండలో ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రైవేట్ విద్యాసంస్థలలో పనిచేసే బోధన బోధనేతర సిబ్బంది సమస్యల కోసం పోరాడే వ్యక్తి, ఎన్ఐఓఎస్ ద్వారా రాష్ట్రంలో సుమారు లక్ష మందికి పైగా డిస్టెన్సులో డిప్లొమా ఇన్ ఎల్మెంటరీ ఎడ్యుకేషన్ పూర్తి చేసి టీచర్ ఉద్యోగానికి అ-ర్హత సాధించడానికి కారకుడు యాదగిరి శేఖర్ రావు అని అన్నారు. మేధావులు, విద్యావంతులకు, పట్టభద్రులు, నిరుద్యోగులు అందరూ ఫిబ్రవరి 27 వ, తేదీ రోజు జరిగే పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ లో పాల్గొని యాదగిరి శేఖర్ రావు (సీరియల్ నెంబర్. 47) కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ట్రస్మా నాయకులు బేరే యాదగిరి, కొండబత్తిని రాజేశం, పెగడపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

**వెంకటాపురం, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆదివారం సిపిఎం పార్టీ నాయకులు చిట్టెం ఆదినారాయణ, రజిత గార్ల కుమార్తె ఆకాంక్ష వెడ్స్ ప్రవీణ్ ల వివాహ వేడుకకు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు .అనంతరం మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ మండలంలోని సామాన్య ప్రజలు చిన్నచిన్న గృహ అవసరాలకు,రైతులు మిర్చి కళ్ళల్లోకి ఇసుక తోలుకునేందుకు అధికారులు ఆంక్షలు విధించడంతో ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన జిల్లా కలెక్టర్,తహసిల్దార్,సి.ఐ తో చరవాణిలో సంభాషించి రైతులకు, సామాన్యులకు ఆటంకం కలిగించద్దని అధికారు లకు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు,బి-బ్లాక్ అద్యక్షులు చిడెం సాంబశివరావు,



గార్లపాటి రవి, చిట్టెం సాయికృష్ణ, పాల్గొన్నారు.

# పోస్టుకార్డు ఉద్యమం చేపట్టిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

**పర్వతగిరి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):**
కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీల ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీయూఎఫ్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కందికట్ల జయ, మండల అధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులతో కలిసి వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామంలో పోస్టాఫీసు వద్ద పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యమకారులు చేసిన పోరాటాలు,త్యాగాల వల్లనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిందని, అలాంటి ఉద్యమకారులను గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిరక్ష్యం వహిస్తుందని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు అధికార పార్టీ నేతలు కాంగ్రెస్ నాయకులు కలిసి ఉద్యమకారులకు 250 గజాల ఇంటిస్థలం, ఉద్యమకారుల గుర్తింపు కార్డులు, ప్రత్యేక సంక్షేమ బోర్డును, ఉచిత రైల్వే, బస్సు పాసులు హెల్త్ కార్డులను, జీవిత బీమా లను ఏర్పాటుచేసి ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ నాయకులు ముదురకోల నాగరాజు, వడ్లకొండ రమేష్, గరుగు రాజు, గఫ్ఫార్, బూర శ్యామ్ గౌడ్,కత్తుల శ్రీను, బరిగల విజయ, అర్షం కుమార్, బొట్ల మధు పాల్గొన్నారు.



## నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కుడా చైర్మన్



**ఆత్మకూరు, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):**
శ్రీ మహంకాళి బీరప్ప నందీశ్వర సింహ వాహన పోతురాజు భోగన్న నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు. ఆదివారం ఆత్మకూరు గ్రామంలో శ్రీ మహంకాళి బీరప్ప నందీశ్వర సింహ వాహన పోతురాజు భోగన్న నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీరప్ప స్వామివారి ఆలయంలో ఏర్పాటు చేసిన విగ్రహాలను పరిశీలించి, ఇంతటి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సభ్యులను అభినందించారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని, బీరప్ప స్వామి వారి ఆశీస్సులు పరకాల నియోజకవర్గ ప్రజలపై ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పెద్ద మొత్తంలో పాల్గొని పూజలు నిర్వహించారు.

## సమాజ సేవకు మహా సంకల్పం అవసరం

**- పీఏసీఎస్ చైర్మన్ కాకి రాల హరిప్రసాద్**



**తొర్రూరు, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):**
సమాజ సేవకు మహాసంకల్పం అవసరమని పీఏసీఎస్ చైర్మన్ కాకి రాల హరిప్రసాద్ అన్నారు. తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాద్ జన్మదినం సందర్భంగా ఆదివారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతిభవనం లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.పలు గ్రామాలకు చెందిన యువకులు రక్తదానంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూరక్తదానం మహాదానమని, ఆపద సమయాల్లో ప్రాణాలు కాపాడేందుకు రక్తం అవసరం అవుతుందన్నారు.యువత, స్వచ్ఛంద సంస్థలు చేసే సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అందించాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేసే వారికి సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు. యువత సేవా కార్యక్రమాలను రూపొందించుకొని ముందుకు సాగడం అభినందనీయమన్నారు. రాజకీయాలు ప్రజల బాగు కోసమేనని, ప్రజలను అభివృద్ధికి తీసుకురావడమే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు. జర్నలిస్టులు, కాకిరాల అభిమానులు, పలు గ్రామాల నాయకులు , పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలు చావా సినిమాను ఆదరించండి

**-రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):**
:ఇటీవల విడుదలై సంచలనం సృష్టిస్తున్నటువంటి చావా సినిమాను రాష్ట్ర ప్రజలందరూ ఆదరించాలని ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు,తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం హనుమకొండ లోని తన నివాసంలో ఆరెకుల సంక్షేమ సంఘం ముఖ్య నేతలతో సమావేశం అయ్యారు.నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హిందూ సామ్రాజ్య స్థాపన కోసం,దిక్కులు బిక్కటిల్లెల కష్టపడినటువంటి మహారాజు చత్రపతి శివాజీ మహారాజ్ అని,అరె మరాఠాల ఆరాధ్య దైవమని, శివాజీ మహారాజ్ చనిపోయిన తర్వాత మరాఠా సామ్రాజ్యాన్ని ఔరంగాజేబు ఆక్రమించాలని చూశాడని,కానీ దానిని ఛత్రపతి శివాజీ మహారాజ్ కొడుకు శంబాజీ మహారాజ్ అడ్డుకున్నాడని అన్నారు.ఎన్ని ప్రయత్నాలు చేసినా మరాఠా సామ్రాజ్యాన్ని ఔరంగాజేబు ఆక్రమించలేదని, ఎప్పటికైనా మరాఠా సామ్రాజ్యాన్ని ఆక్రమించాల నేటువంటి అక్కసు తో శంబాజీ మహారాజ్ కుటుంబ సభ్యులతో చేతులు కలిపిన ఔరంగాజేబు వారికి వివిధ రకాల ఆశలు చూపి,శంబాజీ మహారాజును శత్రు సైన్యం చుట్టుముట్టి,భరించ లేనటువంటి హింసలకు గురి చేశారని అన్నారు.అంత గొప్ప మహారాజు యొక్క చిత్రాన్ని చూసి అందరూ ఆదరించాలని అన్నారు. ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్,రాష్ట్ర నాయకులు కౌడగాని రాంబాబు,రాష్ట్ర విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోటె చిరంజీవి తో పాల్గొన్నారు.

## మహా కుంభమేళలో పుణ్య స్నానమాచరించిన దాస్యం దంపతులు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోమహా కుంభమేళా సందర్భంగా ప్రయాగ్ రాజ్ వద్ద ఉన్న గంగ, యమున, సరస్వతి నదుల త్రివేణి సంగమం వద్ద మాజీ చీఫ్ విప్ బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ దంపతులు ఆదివారం సతీసమేతంగా వెళ్లి పుణ్య స్నానమాచరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో కలిగి కలిగి ఉండాలని ఆ దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

# అంబరాన్నంటిన 'గుండెకారి' వారి పెళ్లి సంబరాలు



**దామెర, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):**
గుండెకారి వారి పెళ్లి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆదివారం హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలో నీ ఏఎన్ఆర్ గార్డెన్స్ లో గుండెకారి అస్మిత – అభిశేక్ ల పెళ్లి అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రాల సాక్షిగా ఇరువురు ఒక్కటయ్యారు. కాగా ఈ వేడుకకు పరకాల ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి, పరకాల మాజీ ఎంఎల్ఏ చల్లా ధర్మారెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి,మాజీ కార్పొరేషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, ప్రముఖ సినీ గేయ రచయిత వరంగల్ శ్రీనివాస్, గాయకులు ఇనుగుర్తి మధు, నాయకులు గండు రామకృష్ణ, జాకీర్ అలీ, బిల్లా రమణారెడ్డి, మన్నెం ప్రకాశ్ రెడ్డి, పోలేపాక శ్రీనివాస్, తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## డిస్నీల్యాండ్ లో ఘనంగా ఫేర్వెల్ పార్టీ




**దామెర, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి ):**
డిస్నీల్యాండ్ ఇ – టెక్నో స్కూల్ లో ఘనంగా ఫేర్వెల్ పార్టీ నిర్వహించారు. శనివారం దామెర మండలం ఒగ్లాలాపూర్ లోని డిస్నీల్యాండ్ ఇ–టెక్నో స్కూల్ లో ఎంతో ఉత్కృష్టంగా ఒక పండుగ వాతావరణంలో ఫేర్వెల్ ఉత్సవాన్ని పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించింది. 133 మంది 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఘనంగా వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ముఖ్య సలహాదారులు దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మీ నివాసం, డైరెక్టర్లు బాలుగు శోభారాణి, దయ్యాల రాకేష్ భాను, దయ్యాల దినేష్ చందర్ లు, అలాగే కుటుంబ సభ్యులు విజయలక్ష్మి, దయ్యాల భానుచందర్ బ్యాంకు మేనేజర్, దయ్యాల బుద్ధదేవ్ సూరజ్ ఎస్బిఐ బ్యాంకు మేనేజర్, అన్న హరిత రాజు –ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, డాక్టర్ ఈశ్వర్, కావ్య, మీనా, శ్రీలత, శ్రావణి మరియు మౌనిక పాల్గొని విద్యార్థులను ఉద్దేషించి మాట్లాడుతూ.. భవిష్యత్తులో విద్యార్థులు ఎలాంటి చెడు అలవాటులకు గురికాకుండా చెడు సహవాసాలు చేయకుండా తల్లిదండ్రులు కన్న కలలు నిజం చేయాలని సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరుడుగా ఎదగాలని మీకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను పాఠశాల యజమాన్యాన్ని మరవకూడదని పాఠశాలకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అందుకు ప్రతి ఒక్క విద్యార్థి కంకణబద్ధుడై ఉండాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని తోటి విద్యార్థులను ఉపాధ్యాయులను అలరించారు. 10వ తరగతి విద్యార్థులు వారి జ్ఞాపకం గా పాఠశాల డైరెక్టర్లకు ఉపాధ్యాయులకు బహుమతులు అందించి ఆశీస్సులు తీసుకున్నారు.

# టిఆర్ఎస్ కుట్రవల్లే రాజలింగమూర్తి హత్య

**- మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్**

**గణపురం ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):**
టిఆర్ఎస్ కుట్రవల్లే రాజలింగమూర్తి హత్య జరిగిందని భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రేపాక రాజేందర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన నాగెల్లి రాజలింగమూర్తి హత్య బి ఆర్ ఎస్ పార్టీ కుట్రేనని. నాగేల్లి రాజలింగమూర్తి హత్య భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్య అనుచరుడు. భూపాలపల్లి మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబుకు సంబంధం ఉందని ఈ హత్యలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి మాజీ మంత్రి హరీష్ రావు మాజీ సీఎం కేసీఆర్ కనుసన్నల్లో హత్య జరిగిందని ఇట్లాంటి హత్యా రాజకీయాలను ప్రోత్సహించడం సరైంది కాదన్నారు ఇది కేవలం కాలేశ్వరం ప్రాజెక్టు అవినీతిని ప్రశ్నించినందుకే హత్య చేయడం జరిగిందని విమర్శించారు .హత్యలో ఎంత పెద్ద నాయకులు ఉన్నా. పూర్తిస్థాయి విచారణ జరిపి నేరస్తులను కఠినంగా శిక్షించి రాజలింగమూర్తి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్. గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ గౌడ్. సీనియర్ నాయకులు బోనాల రాజమౌళి మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ.మాజీ ఎంపీటీసీ దూదయ్య.మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ సీనియర్ నాయకులు ఇమ్మడి వెంకటేశ్వర్లు. దూడపాక దుర్గయ్య. మాజీ వార్డ్ మెంబర్ లు గంధం ఉదయాకర్ మోటం రాజేష్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

